E-KABURU

# ఈ-కబురు

E-PAPER

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

13 - 04-2025 ఆదివారం | పేజీలు–6 | హైదరాబాద్

ekaburu.com

వారంలోగా క్షమాపణ చెప్పాలి..

2లో

## ‘భూభారతి’ – ఇందిరమ్మ

## ఇండ్లపై సీఎం రేవంత్ కీలక దిశానిర్దేశాలు



- ధరణి స్థానంలో భూభారతి – పైలట్ ప్రాజెక్టుతో శ్రీకారం
- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ స్థాయి కమిటీల కీలక పాత్ర
- అనర్హులకు ఇండ్లు కేటాయిస్తే కఠిన చర్యలు తప్పవు
- ప్రతి మండలంలో భూభారతి అవగాహన సదస్సులు – కలెక్టర్లకు బాధ్యత

**ఈ కబురు హైదరాబాద్:** ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతి పోర్టల్‌ను రూపకల్పన చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. భూభారతి పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని ఈ నెల 14 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో ఉన్నతాధికారులతో తరువాయి 2లో



## చరిత్రలో తొలిసారి.. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు చట్టాలుగా

- సుప్రీంకోర్టు ఫైర్! గవర్నర్ కి టైమ్‌లిమిట్ ఉందని తేల్చేసిన తీర్పు!
- రాజ్యాంగాన్ని తుంచే హక్కు గవర్నర్‌కు లేదు – ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు!
- గవర్నర్ ఆమోదం లేకుండానే 10 బిల్లులు చట్టాలు! తమిళనాడులో చరిత్రాత్మక పరిణామం!
- గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు తమిళనాడు లో చట్టాలుగా మారాయి. సుప్రీంకోర్టు తీర్పువేళ ఈ పరిణామం చోటుచేసుకుంది.

**ఈ కబురు** :పెండింగ్ బిల్లుల విషయంలో సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చిన వేళ.. తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిపై చేసింది. ఈమేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపగా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై 2023లో సుప్రీంకోర్టును తరువాయి 2లో



## పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూత

**పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు.**

**ఈ కబురు,** కూసుమంచి (ఖమ్మం): పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య (85) కన్నుమూశారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మొక్కల ప్రేమికుడు రామయ్య.. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకున్నారు. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. వనజీవి రామయ్య స్వగ్రామం ఖమ్మం జిల్లా రెడ్డిపల్లి. కోటిగాపైగా మొక్కలు నాటి ఆయన సరికొత్త చరిత్ర సృష్టించారు. 2017లో పద్మశ్రీ 2లో

## వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోం: మమతా బెనర్జీ



**వక్ఫ్ (సవరణ) చట్టంపై పశ్చిమ బెంగాల్‌లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమవుతుండటంతో రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయబోమని మమతా బెనర్జీ వెల్లడించారు.**

**ఈ కబురు:** వక్ఫ్ చట్టం అమలు విషయంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి తన వైఖరిని స్పష్టం చేశారు. దానిని బెంగాల్‌లో అమలు చేయబోమని పునరుద్ఘాటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది.

వక్ఫ్ చట్టం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు కేంద్ర మైనారిటీ వ్యవహారాలశాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో శనివారం బెంగాల్‌లోని మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన తరువాయి 2లో



## గవర్నర్ల నుంచి రాష్ట్రపతికి బిల్లుల అంశం.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్లు పంపే బిల్లుల అంశంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది.**

**ఈ కబురు:** రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 2లో



## ఆధునికకాల సవాళ్లకు భారతీయ వేదాల్లో పరిష్కారం

**యుద్ధాలు, సంఘర్షణలు, మానవ విలువల క్షీణత వంటి ఆధునికకాల ప్రపంచ సవాళ్లకు భారతీయ వేదాల్లో చూపిన అద్వైత సిద్ధాంతం పరిష్కారాలు చూపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.**

**ప్రధాని మోదీ ఉద్ఘాటన**

మధ్యప్రదేశ్‌లోని ఇసాన్‌గఢ్ ఆనంద్‌పుర్‌ధామ్‌లో శుక్రవారం పూజలు చేస్తున్న ప్రధాని మోదీ

**ఈ కబురు,అశోక్‌నగర్:** యుద్ధాలు, సంఘర్షణలు, మానవ విలువల క్షీణత వంటి ఆధునికకాల ప్రపంచ సవాళ్లకు భారతీయ వేదాల్లో చూపిన తరువాయి

## అన్యాయంపై ప్రశ్నిస్తే పరువునష్టం దావా వేస్తారా? : హరీశ్‌రావు

**భారాస నేత రాకేశ్‌రెడ్డిపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.**

**ఈ కబురు, హైదరాబాద్:** భారాస నేత రాకేశ్‌రెడ్డిపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ చర్యలను ఆయన ఖండించారు. గ్రూప్1 అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై ప్రశ్నిస్తే పరువునష్టం దావా వేస్తారా? అని ప్రశ్నించారు. ఆరోపణలు వస్తే.. తరువాయి 2లో



3లో

## ‘ఒకరు సంచులు మోస్తే.. మరొకరు చెప్పులు మోస్తారు’

**ఈ కబురు,హైదరాబాద్:** రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీపై నిప్పులు చెరిగారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రెండు ఢిల్లీ పార్టీల్లో ఒకటి సంచుల పార్టీ అయితే, మరొకటి చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు విమర్శలు చేశారు కేటీఆర్. గతంలో కేసీఆర్ నాయకత్వంలో ఏప్రిల్, మే నెలల్లో కూడా మానేరు ఓ సజీవధారగా ప్రవహించదన్నారు కేటీఆర్. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక చిన్న పర్రె పడితే బద్నాం చేశారని బీజేపీ, కాంగ్రెస్ పై మండిపడ్డారు.

ఎస్ఎల్బీసీలో ఎనిమిది చనిపోతే, సుంకిశాల కూలిపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు రాదని ప్రశ్నించారు.భూకంపం 2లో





## ‘అణు’ చర్చలు షురూ.. ఇరాన్, అమెరికాల ప్రతినిధుల భేటీ

**‘అణు’ చర్చల విషయంలో అమెరికా, ఇరాన్‌ల ప్రతినిధులు ఒమాన్ వేదికగా సమావేశమయ్యారు.**

**ఈ కబురు:** ‘అణు’ చర్చల విషయంలో అమెరికా , ఇరాన్‌లు ముందడుగేశాయి. ఇరుదేశాల ప్రతినిధులు శనివారం ఒమన్ వేదికగా సమావేశమయ్యారు. తొలివిడత చర్చలు ముగిశాయని, ఇరుపక్షాలు 2లో



## జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహే: వెంకయ్య నాయుడు

**జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు.**

**ఈ కబురు,తిరుపతి:** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ తరువాయి 2లో

## ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని కాపాడాం: మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.**

**ఈ కబురు:** హైదరాబాద్: ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

“సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని తరువాయి 4లో

## పంజాబ్ బ్యాటర్ల వీరబాదుడు.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ముందు భారీ లక్ష్యం



6లో



## 85వేల వీసాలు ఇచ్చిన చైనా.. భారత స్నేహితులకు స్వాగతమంటూ పోస్ట్

తన దేశ పర్యటక రంగానికి ఊతం ఇచ్చేలా భారతీయులకు చైనా భారీ సంఖ్యలో వీసాలను జారీ చేస్తోంది.

# వారంలోగా క్షమాపణ చెప్పాలి..

**భారాస నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డిపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆగ్రహం వ్యక్తం చేసింది.**

**ఈ కబురు,హైదరాబాద్:** భారాస నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డిపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరువు నష్టం దావా వేసింది. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్1 ఫలితాల విషయంతో తప్పుడు ఆరోపణలు చేశారని రాకేశ్‌రెడ్డికి కమిషన్ నోటీసులు ఇచ్చింది. వారంలో రోజుల్లో సమాధానమిచ్చి క్షమాపణలు చెప్పాలని కమిషన్ డిమాండ్ చేసింది. లేదంటే పరువునష్టం, క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. ఇకపై భవిష్యత్తులో ఎలాంటి ఆరోపణలు చేయొద్దని రాకేశ్‌రెడ్డికి సూచించింది.

**రేవంత్‌రెడ్డికి నోటీసులు ఎందుకివ్వలేదు: రాకేశ్‌రెడ్డి**

టీజీపీఎస్సీ నోటీసులపై రాకేశ్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఇలాంటి నోటీసులకు భయపడబోనని, గ్రూప్1 పరీక్షలో అవకతవకలపై ప్రశ్నిస్తే తనపై పరువు నష్టం దావా వేశారని అన్నారు. ప్రశ్నిస్తేనే పరువు పోతే.. మరి జీవితాలను కోల్పోతున్న నిరుద్యోగులు ఏం చేయాలని ప్రశ్నించారు? '' గతంలో రేవంత్‌రెడ్డి ఇదే టీఎస్‌పీఎస్సీపై ఎన్నో విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డికి ఇలాంటి నోటీసులు ఎందుకివ్వలేదు? మీ దావాపై త్వరలోనే వివరంగా సమాధానం ఇస్తా'' రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు.

# చరిత్రలో తొలిసారి.. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు చట్టాలుగా

మొదటి పేజి తరువాయి

ఆశ్రయించింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని తెలిపింది. రెండోసారి ఆమోదించిన బిల్లుల విషయంలోను ఆయన తీరు మారలేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. ఈ వ్యవహారంపై ఇటీవల సుప్రీం తీర్పు వెలువరించింది.

**గవర్నర్ల నుంచి రాష్ట్రపతికి బిల్లుల అంశం.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవికుమార్ తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని సంచలనాత్మక తీర్పు వెలువరించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని మంగళవారం పేర్కొంది.

''గవర్నర్ 10 బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి పెట్టడం న్యాయ సమ్మతం కాని ఏకపక్ష చర్య. అందుకే ఆ చర్యను తోసిపుచ్చుతున్నాం'' అని జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. పెండింగులో పెట్టిన పది బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని స్పష్టంచేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం. ఒకవేళ మంత్రిమండలి సలహా లేకుండా గవర్నర్ బిల్లు ఆమోదాన్ని నిలిపి ఉంచాలని భావించిన పక్షంలో మూడు నెలల్లోగా అలాంటి బిల్లును శాసనసభకు తిరిగి పంపాలని సూచించింది.

గవర్నర్ ఈ కాల నిర్దేశాన్ని పాటించనిపక్షంలో ఆయన చర్యపై కోర్టులు న్యాయసమీక్ష జరపవచ్చని వెల్లడించింది. మంత్రి మండలి సలహా మేరకు తప్పనిసరిగా పనిచేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణాధికారాలేవీ లేవని, రాజ్యాంగంలోని 200వ అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టంచేస్తోందని తెలిపింది. రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి ఉంచే అధికారం గవర్నర్‌కు లేదంది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

# గవర్నర్ల నుంచి రాష్ట్రపతికి బిల్లుల అంశం.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గడువు నిర్దేశిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈతరహా తీర్పు చెప్పడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవికుమార్ తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని ఇటీవల సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని సంచలనాత్మక తీర్పు వెలువరించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం.

ఒకవేళ మంత్రి మండలి సలహా లేకుండా గవర్నర్ బిల్లు ఆమోదాన్ని నిలిపి ఉంచాలని భావించిన పక్షంలో మూడు నెలల్లోగా అలాంటి బిల్లును శాసనసభకు తిరిగి పంపాలని సూచించింది. గవర్నర్ ఈ కాల నిర్దేశాన్ని పాటించని పక్షంలో ఆయన చర్యపై కోర్టులు న్యాయసమీక్ష జరపవచ్చని వెల్లడించింది. మంత్రి మండలి సలహా సూచనల మేరకు తప్పనిసరిగా పనిచేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణాధికారాలేవీ లేవని, రాజ్యాంగంలోని 200వ అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపింది. రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి ఉంచే అధికారం గవర్నర్‌కు లేదంది

# పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూత

మొదటి పేజి తరువాయి



పురస్కారం అందుకున్నారు.

**తీవ్ర విచారానికి లోనయ్యా: ఏపీ సీఎం చంద్రబాబు**

వనజీవి రామయ్య మృతి వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనైనట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. పచ్చదనం ప్రాధాన్యత చెప్పిన రామయ్య నేటితరానికి ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

**రామయ్యే నిజమైన పర్యావరణ యోధుడు: నారా లోకేశ్**

వనజీవి రామయ్య మరణం బాధాకరమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే సందేశమే ఆయన జీవిత సారాంశమని పేర్కొన్నారు. చెట్ల ఆవశ్యకత చెప్పిన రామయ్యే నిజమైన పర్యావరణ యోధుడని పేర్కొన్నారు. వనజీవి రామయ్య చూపిన మార్గం భావితరాలకు ప్రేరణ అని వివరించారు.

**రామయ్య మార్గం నేటి యువతకు ఆదర్శం: సీఎం రేవంత్**

పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి లేనిదే మనుగడ లేదని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన అని చెప్పారు. వ్యక్తిగా మొక్కలు నాటి సమాజాన్నే ప్రభావితం చేసిన వ్యక్తి రామయ్య అన్నారు. ఆయన మరణం సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. రామయ్య సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శమన్నారు.

**తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయింది: కేసీఆర్**

వనజీవి రామయ్య మరణం పట్ల భారాస అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పచ్చదనం పరిరక్షణ కోసం వనజీవి చేసిన కృషిని స్మరించారు. ఆయన మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయిందన్నారు. పర్యావరణం కోసం ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని వివరించారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన అందించిన సహకారం గొప్పదన్నారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# 'భూభారతి' – ఇందిరమ్మ ఇండ్లపై సీఎం రేవంత్ కీలక దిశానిర్దేశాలు

మొదటి పేజి తరువాయి



సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు సీఎం తెలిపారు. భూభారతి పోర్టల్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించే బాధ్యత కలెక్టర్లదేనని సీఎం స్పష్టం చేశారు

తెలంగాణ రాష్ట్రంలో 'ఇందిరమ్మ ఇండ్లు' పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సీఎం రేవంత్ ఇటీవల ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా, పథకంలో పారదర్శకతను నిర్ధారించేందుకు మరియు నిజమైన అర్హులైన వారికి గృహాలను కేటాయించేందుకు సూచనలు చేశారు:

**గ్రామ స్థాయి కమిటీల బాధ్యత:**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామ స్థాయిలో ఏర్పాటైన ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్తగా పనిచేయాలి.

**తహశీల్దార్ మరియు మండల స్థాయి బృందాల పరిశీలన:**

కమిటీలు రూపొందించిన అర్హుల జాబితాలను తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్లతో కూడిన మండల స్థాయి బృందం క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ధృవీకరించాలి.

**అనర్హులకు గృహాల కేటాయింపు నివారణ:**

అనర్హులకు ఇండ్లు కేటాయించబడినట్లు తేలితే, ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి, ఆ స్థానంలో అర్హులైన వారికి గృహం మంజూరు చేయాలి.

**అవకతవకలపై కఠిన చర్యలు:**

పథకంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలి. దందాలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలి.

**లబ్ధిదారుల సౌకర్యం కోసం అదనపు సదుపాయాలు:**

గృహ నిర్మాణంలో లబ్ధిదారులు తమ అవసరాలకు అనుగుణంగా 50% అదనపు స్థలాన్ని నిర్మించుకునే అవకాశం కల్పించాలి.

**నిర్మాణ సామగ్రి సరఫరా:**

ఇందిరమ్మ ఇండ్లకు సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని సరసమైన ధరలకు అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

# వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోం: మమతా బెనర్జీ

మొదటి పేజి తరువాయి

భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీంతో 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో మమత ఎక్స్ వేదికగా స్పందించారు.

''ప్రతి జీవితం ఎంతో విలువైంది. రాజకీయాల కోసం అల్లర్లకు పాల్పడవద్దు. అలాంటి వారు సమాజానికి ప్రమాదకారులు. వారిపై చట్టపమైన చర్యలు ఉంటాయి. ఈ తరహా ప్రవర్తనను ఉపేక్షించం. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధికోసం మతాన్ని దుర్వినియోగం చేసే ప్రయత్నం చేస్తున్నాయి. అలాంటి చర్యలకు లొంగకండి. మతం అంటే మానవత్వం, నాగరికత, సామరస్యం అని నా భావన. శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాలని నేను ప్రతి ఒక్కరిని కోరుతున్నాను. ఇక, మీరంతా వ్యతిరేకిస్తోన్న చట్టాన్ని చేసింది మేము కాదు..కేంద్రం. మీకు కావాల్సిన సమాధానాలు అడగాల్సింది కేంద్రాన్ని. ఆ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోం'' అని సీఎం స్పష్టం చేశారు.

కాగా శుక్రవారం నుంచి కొనసాగుతోన్న నిరసనలపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆందోళనలను అదుపులోకి తీసుకురావడానికి అవసరమయితే కేంద్ర సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని.. సమాజంలోని ఇతర వర్గాలలో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి కొన్ని అవాంఛనీయ శక్తులు చేస్తున్న ప్రయత్నాలని మండిపడింది.

# జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహే: వెంకయ్య నాయుడు

మొదటి పేజి తరువాయి

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు.

# ...ప్రశ్నిస్తే పరువునష్టం దావా వేస్తారా?

మొదటి పేజి తరువాయి

వాస్తవాలు బయటపెట్టాల్సింది పోయి కేసులు పెడతారా? అని నిలదీశారు. ''ప్రశ్నించిన వారిపట్ల నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గం. అక్రమ కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటాం'' అని హరీశ్ అన్నారు.

# ...భారతీయ వేదాల్లో పరిష్కారం

మొదటి పేజి తరువాయి

అద్వైత సిద్ధాంతం పరిష్కారాలు చూపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్ జిల్లా ఆనంద్‌పుర్ ధామ్‌ను ప్రధాని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మానవులందరూ ఒకటే అనే ఆలోచన ప్రపంచానికి వెలుగునిస్తుందని, సంఘర్షణలను అంతం చేయగలదని తెలిపారు. రుషులు, పండితులు, సాధువులతో కూడిన భారతదేశం విపత్కర పరిస్థితులు ఎదురైనపుడల్లా సమాజానికి మార్గం చూపిందన్నారు. పూజ్య స్వామి అద్వైత్ ఆనంద్‌జీ మహరాజ్ జీవితం ఈ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఆనంద్‌పుర్ ధామ్ పర్యావరణ పరిరక్షణలోనూ గొప్ప పాత్ర పోషిస్తోందని ప్రధాని ప్రశంసించారు.

# ..సంచులు మోస్తే..

మొదటి పేజి తరువాయి

వచ్చినా తట్టుకుని నిలబడింది కాళేశ్వరమని, మేడిగడ్డకు ఇప్పటికైనా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్ సీయూ భూములపై స్వయానా కుదవ పెడితే.. మరో మంత్రేమో ఏం లేదంటారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మీదీ కాని భూమిని తనఖా పెట్టడం తప్పు కాదా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

# 'అణు' చర్చలు షురూ.. ఇరాన్, అమెరికాల ప్రతినిధుల భేటీ

మొదటి పేజి తరువాయి





వచ్చే వారం మరిన్ని చర్చలు నిర్వహించనున్నట్లు ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. ఒమన్ విదేశాంగ మంత్రి సమక్షంలో అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చిలు క్లుప్తంగా మాట్లాడుకున్నారని తెలిపింది. దశాబ్దాలుగా వివాదాలు కొనసాగుతున్న వేళ.. ఇరు దేశాల ప్రతినిధుల మధ్య ప్రత్యక్ష సంభాషణను ఇది సూచిస్తోంది.

ఒమన్ స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైన చర్చలు..సాయంత్రం 5.50 వరకు కొనసాగినట్లు సమాచారం. పరోక్ష చర్చలు ప్రారంభమైనట్లు ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘేయి ధ్రువీకరించారు. తమ దేశ ప్రయోజనాలు కాపాడుకోవడమే అత్యంత ముఖ్యమన్నారు. ఇదిలా ఉండగా.. న్యూక్లియర్ డీల్‌ను అంగీకరించకపోతే సైనిక చర్యకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అదే జరిగితే ఎదురుదాడులకు వెనకాడబోమని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ సైతం తెలిపారు.

యాపిల్‌కు ట్రంప్ గుడ్‌న్యూస్.. సుంకాల నుంచి ఫోన్లు, కంప్యూటర్లకు మినహాయింపు

ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు ఇరాన్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణుఒప్పందం నుంచి అగ్రరాజ్యం వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి ఎన్నో ఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఇరాన్‌తో చర్చలు జరిపేందుకే ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. అయితే, ప్రత్యక్ష చర్చలకే ముందుకొస్తామని పెజెష్కియాన్ ప్రభుత్వం తెలిపింది. ఈ క్రమంలోనే తొలి భేటీ జరిగింది

# 85వేల వీసాలు ఇచ్చిన చైనా.. భారత స్నేహితులకు స్వాగతమంటూ పోస్ట్



**ఈ కబురు:** సరిహద్దు విషయంలో భారత్‌చైనా మధ్య ఎప్పుడూ ఉద్రిక్త వాతావరణమే కనిపిస్తుంటుంది. అయితే ఇటీవల ఆ వైఖరిలో మార్పు వస్తున్నట్లు స్పష్టమవుతోంది. భారత్‌వైపు చైనా స్నేహహస్తాన్ని చాస్తోంది. ఈ క్రమంలోనే విదేశీ పర్యటకులను ఆకట్టుకునేలా.. మరీ ముఖ్యంగా తమ దేశంలో భారతపౌరుల ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది. దానిలో భాగంగా ఏప్రిల్ 9 వరకు 85వేల వీసాలు జారీ చేసింది. ఈ మేరకు మనదేశంలోని చైనా రాయబారి జు ఫీహాంగ్ వెల్లడించారు.

''భారత్‌లోని చైనా ఎంబసీ, కాన్సులేట్లు ఈ ఏడాది ఏప్రిల్ 9 వరకు భారతీయులకు 85వేలకుపైగా వీసాలు జారీ చేశాయి. చైనాను సందర్శించడానికి మరింతమంది భారత స్నేహితులకు స్వాగతం. సురక్షిత, స్నేహపూర్వక, స్ఫూర్తివంతమైన చైనాను అన్వేషించండి'' అని ఫీహాంగ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మార్చిలో కూడా ఆయన ఈ తరహా పోస్టు చేశారు. అప్పటికే 50వేల వీసాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో వీసా ధరలపై తగ్గింపును డ్రాగన్ మరో ఏడాది పొడిగించిన సంగతి తెలిసిందే. 2025 డిసెంబరు 31 వరకు వీసా ఫీజుల తగ్గింపు కొనసాగుతుందని వెల్లడించింది.

**గంట ప్రయాణం ఒక్క నిమిషంలో.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వంతెన**

చైనాను సందర్శించే విదేశీయుల ప్రయాణ విధానాలను క్రమబద్ధీకరించడం కోసం ఈ చర్యలు చేపట్టామని దౌత్య కార్యాలయం అప్పట్లో వెల్లడించింది. గతేడాది ఈ వీసా ధరలను తగ్గించారు. అప్పటినుంచి సింగిల్ ఎంట్రీ వీసాలకు రూ.2,900, డబుల్ ఎంట్రీ వీసాలకు రూ.4,400 వసూలుచేస్తున్నారు. ఆరు నెలల గడువు ఉండే మల్టిపుల్ ఎంట్రీ వీసాకు రూ.5900, సంవత్సరం, అంతకంటే పైబడి గడువు ఉండే మల్టీ ఎంట్రీ వీసా రూ.8,800 చెల్లించాల్సి ఉంటుంది.

గత అక్టోబర్ నుంచి చైనా నుంచి సానుకూల వైఖరి కనిపిస్తోంది. వాస్తవాధీన రేఖ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించుకోవడం కోసం భారత్ , చైనా ఆ నెలలోనే కీలక గస్తీ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల భారత ఆర్థిక వృద్ధి అమోఘం అంటూ చైనా కాన్సుల్ జనరల్ జువీ కొనియాడిన సంగతి తెలిసిందే. హిందీ చినీ భాయ్ భాయ్' అంటూ భారత్ సాధించిన విజయాలను ప్రస్తావించారు. ఇక అమెరికా ప్రతీకార సుంకాల వేళ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు స్నేహహస్తం చాచారు. భారత్‌తో కలిసి ఉమ్మడి భవిష్యత్తు లక్ష్యంగా పనిచేసే సమాజాన్ని నిర్మించాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.

## జైలు నుంచి విడుదలైన
# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నవీన్ ఎర్రం

**స్వాగతం పలికిన విద్యార్థులు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
కంచ గచ్చిబౌలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులను అడ్డుకోవడంతో పాటు విద్యార్థులతో కలిసి ఉద్యమించిన కేసులో అరెస్టయిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నవీన్ ఎర్రం శనివారం జైలు నుంచి విడుదలయ్యారు. గత 12 రోజుల పాటు జైలులో ఉన్న నవీన్ కు ఏప్రిల్ 10వ తేదీన హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శనివారం ఉదయం నవీన్ ను విడుదల చేశారు. ఈమేరకు జైలు నుంచి విడుదలైన నవీన్ కు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు స్వాగతం పలికారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో నవీన్ కు స్వాగతం పలికిన అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి యూనివర్సిటీకి వెళ్లిన విద్యార్థులు సాయంత్రం ర్యాలీ నిర్వహించేందుకు ప్రయత్నించారు. వర్సిటీ ప్రధాన గేటు ముందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని విద్యార్థులు మొదట ప్రకటించినా, రాత్రి వరకు సమావేశం నిర్వహించలేదు. నవీన్ ఎర్రం విడుదలపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు వర్సిటీ భూముల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని కంచె గచిబౌలి సర్వే నెంబరు 25లో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల వేలానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధం కావడం, ఇందులో భాగంగా జెసిబిలతో పనులు చేపట్టిన విషయం తెలిసిందే. కాగా యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఆందోళన చేపట్టిన విద్యార్థులు ప్రభుత్వం చేపట్టిన పనులను అడ్డుకున్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ లో పీహెచ్డీ చదువుతున్న నవీన్ ఎర్రం సైతం విద్యార్థుల ఆందోళనలో ముందుండి పాల్గొన్నారు. మార్చి 30వ తేదీన టిజిఐఐసి ఆధ్వర్యంలో కంచ గచ్చిబౌలి భూముల్లో చేపడుతున్న పనులను నవీన్ ఆధ్వర్యంలో విద్యార్థులు అడ్డుకోవడంతో పాటు జెసిబి పనులకు అడ్డుతగిలారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీసులు నవీన్ తో పాటు పలువురు విద్యార్థుల మీద కేసు నమోదు చేయడంతో ఇద్దరు విద్యార్థులు జైలుకు వెళ్లారు. మిగిలిన విద్యార్థులు విడుదల కాగా, నవీన్ మాత్రం గత 12 రోజులుగా జైలులోనే ఉన్నాడు. కాగా హైకోర్టు నవీన్ కు బెయిలు మంజూరు చేస్తూ ఏప్రిల్ 10వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దృవపత్రాల పరిశీలన అనంతరం శనివారం తెల్లవారు జామున నవీన్ జైలు నుంచి విడుదలయ్యాడు. నవీన్ విడుదలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం హర్షం వ్యక్తం చేసింది. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు తెలిపారు.


వర్సిటీ విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నవీన్ ఎర్రం




హనుమాన్ జయంతి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

## బలం, ధైర్యం, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు భగవాన్ హనుమాన్ అని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు. రామబంటు హనుమంతుడి పట్టుదలకు, కార్యదీక్షకు, స్వామి భక్తికి ప్రతిరూపమని అన్నారు. శ్రీరామ భక్త హనుమాన్ జయంతి ఉత్సవాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండాలో శనివారం ఘనంగా నిర్వహించారు. గోపన్ పల్లిలోని శ్రీశ్రీ వీరాంజనేయ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నసమారధన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని అన్నారు. ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతిని వానర దేవుడు, శ్రీరాముని అమిత భక్తుడైన హనుమంతుని జన్మ జ్ఞాపకార్థం జరుపుకుంటారని, చైత్రమాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారన్నారు. హనుమంతుడిని ఆరాధించడం వల్ల మనకు దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని, చెడుపై విజయం సాధించడంలో సహాయ పడుతుందని అన్నారు. హనుమంతుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరామ్, రమేష్, మధు,గోపనపల్లి తండా గ్రామస్థులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## లింగంపల్లి అండర్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
# అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గాంధీ

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద 4 కోట్ల రూపాయల అంచనావ్యయంతో కొనసాగుతున్న నాలా విస్తరణ పనులను, వరద నీటి కాల్వ నిర్మాణ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 4 కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణ పనులను చేపడుతున్నామని, పనులు తుది దశలో ఉన్నాయన్నారు.

అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన చేపట్టాలని, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పనులను వేగవంతం చేయాలని, పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని అధికారులను హెచ్చరించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని తెలిపారు.


అండర్ బ్రిడ్జి వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఈ సందర్భంగా కల్వర్ట్ నిర్మాణం, వరద నీటి కాల్వ నిర్మాణ పనులుపై అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. లింగంపల్లి అండర్ బ్రిడ్జి తో స్థానికులు పడుతున్న ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు.ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు స్వాంతన చేకూరుతుందన్నారు. వర్షం పడిన ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం కారణంగా పరిసర ప్రాంత ప్రజలకు, వాహనదారులకు ,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి, జిహెచ్ఎంసి ఈఈ జీకెడీ ప్రసాద్ , డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లమయ్య, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, అంజాద్ పాషా, హమీద్, రాహుల్, కాలనీ వాసులు పాల్గొన్నారు.


మాధవ రావుకు నియామక పత్రం అందజేస్తున్న ఆర్. కృష్ణయ్య

## శేరిలింగంపల్లి మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వల్లపు మాధవరావు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
శేరిలింగంపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వల్లపు మాధవరావు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల అధ్యక్షుడిగా వల్లపు మాధవరావును నియమిస్తూ ఆర్.కృష్ణయ్య నియామక పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడతూ సుదీర్ఘ కాలం నుండి పోరాటాలు చేసి విద్యా, వైద్యం, ఉపాధి రంగాలలో మన హక్కులను సాధించుకున్నామన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాజకీయంగా చట్ట సభలో మన జనాబా దామాషా ప్రకారం అవకాశాల కోసం సంఘటితమై కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. యువకుడు మాధవరావు శేరిలింగంపల్లి మండలంలో బిసిలను సమన్వయపరచి.. అవగాహన కల్పించి.. బిసిల మధ్య ఐక్యత కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాధవ రావు మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగూరు శ్రీనివాస్ యాదవ్, భేరి రాంచందర్ యాదవ్, ఆర్.కె సాయన్న, బొమ్మ కంటి సందీప్ కుమార్, యండి గౌస్ ఖాన్, ఎస్ ప్రసాద్, టి శ్రీనివాస్, టి.ఏడుకొండలు, జే.రవి, జల్లే విజయ్ కుమార్ నాయకులు బండి రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను
# విజయవంతం చేయండి

**శేరిలింగంపల్లి బీఆర్ఎస్వీ పోస్టర్ ఆవిష్కరణ**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో శేరిలింగంపల్లి నుంచి తరలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శేరిలింగంపల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. శనివారం తన కార్యాలయంలో బీఆర్ఎస్వీ శేరిలింగంపల్లి నియోజవర్గంకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ ప్రజలకు కొండంత అండ గులాబీ జెండా అని తెలిపారు. ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు విద్యార్థులు భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమిస్తే పోరాటం మరో స్థాయికి చేరుకుందన్నారు. నాడు ఇద్దరు ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ సాధించుకు వచ్చారని కొనియాడారు. కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ ఆగం కాకుండా కేసీఆర్ నిరంతరం శ్రమించారని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చేసిన చరిత్ర కేసీఆర్ దేనని, దాన్ని పాడు చేసే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రజతోత్సవ సభకు శేరిలింగంపల్లిలోని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్ తో బిఆర్ఎస్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యాములవలస, మియాపూర్ రాజు, ముజీబ్ ,కోటి, రమణ ,రోహిత్, జస్వంత్ ,తాతాజీ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న రవీందర్ యాదవ్



ప్రపంచానికి ఆనంద్ మహీంద్రా

## హెచ్చరిక.. ట్వీట్ వైరల్

**ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ప్రపంచ వాణిజ్య డైనమిక్స్ వేగంగా మారుతున్నాయని హెచ్చరించారు. ప్రపంచంలోని టాప్ 10 అతిపెద్ద ఎగుమతిదారుల ఇన్ఫోగ్రాఫిక్ ర్యాంకింగ్స్‌ను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. దాంతోపాటు బాబ్ డైలాన్ రాసిన పాటలోని సారాంశాన్ని కూడా పోస్ట్ చేశారు. ప్రపంచంలోని విభిన్న దేశాల ఎగుమతుల ఆధిపత్యం ఎక్కువ కాలం ఉండకపోవచ్చని సూచించారు.**

'ఈ చార్ట్ చూడండి. ఎందుకంటే ఈ క్రమం మీరు ఊహించిన దానికంటే వేగంగా మారబోతోంది. ఇప్పుడు ఎగుమతుల్లో ముందువరుసలో ఉన్న కొన్ని దేశాలు కొంతకాలానికి తర్వాతి స్థానాలకు పడిపోతాయి' అని తెలియజేస్తూ బాబ్‌డైలాన్ గీతాన్ని కోట్ చేశారు. ఆయన షేర్ చేసిన ఛార్ట్‌లో ఎగుమతుల పరంగా చైనా (3.51 ట్రిలియన్ డాలర్లు), యునైటెడ్ స్టేట్స్ (3.05 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (2.10 ట్రిలియన్ డాలర్లు) మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. తరువాత జపాన్, యూకే, ఫ్రాన్స్, భారతదేశం వంటి దేశాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సాహసోపేతమైన టారిఫ్ నిర్ణయాల కారణంగా ప్రపంచ ఆర్థిక మాంద్యం భయాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖులు తమదైన రీతిలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచ ఎగుమతులకు సంబంధించి మెకానికల్ ఇంజినీరింగ్ వరల్డ్ రూపొందించిన ఛార్ట్‌ను మహీంద్రా షేర్ చేసిన క్రమంలో నెటిజన్లు విభిన్నంగా స్పందించారు. ప్రపంచంలోని టాప్ 10 ఎగుమతిదారులను ప్రదర్శించే జాబితాలో భారతదేశం ఉనికి పట్ల కొందరు ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. కొంతమంది దేశం కొన్ని సంవత్సరాలలో రెండో లేదా మూడో స్థానానికి చేరుకోవచ్చని సూచించారు.



## విదేశీ కంపెనీలకు ఆహ్వానం

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారత్‌లో ఇన్వెస్ట్ చేయమంటూ ఆస్ట్రియన్ కంపెనీలకు తాజాగా ఆహ్వానం పలికారు. నూతన, వర్ధమాన రంగాలలో ఇందుకు పలు అవకాశాలున్నట్లు పేర్కొ న్నారు. ఆస్ట్రియా రాజధాని వియన్నాలో ఏర్పాటైన ఇండియా–ఆస్ట్రియా బిజినెస్ రౌండ్‌టేబుల్ సందర్భంగా భారత్‌లో పెట్టుబడి అవకాశాలను వినియోగించుకోవలసిందిగా సూచించారు.**

ఆర్థిక పురోభివృద్ధి, సులభతర బిజినెస్ నిర్వహణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో దేశం వేగంగా ముందుకెళుతున్నట్లు తెలియజేశారు. వర్ధమాన రంగాలలో పలు అవకాశాలు పుడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజెన్, ఎలక్ట్రిక్ వాహనాలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్నోవేషన్‌లను ప్రస్తావించారు. ఆసియా, దక్షిణ ప్రపంచానికి భారత్ అద్భుతమైన గేట్‌వేగా అభివర్ణించారు.

ఇండియా-ఆస్ట్రియా ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యం మరింత బలపడుతుందని, అత్యధిక అవకాశాలున్నాయని వ్యాఖ్యానించారు. భారత్‌లో విస్తరించిన తయారీ, సామర్థ్యాలను ప్రస్తావిస్తూ ఆస్ట్రియన్ కంపెనీలు కేపబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. తద్వారా దేశీయంగా లభించే అత్యున్నత ఐటీ, డిజిటల్ నైపుణ్యాలను వినియోగించుకోవచ్చని చెప్పారు.



## ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని కాపాడాం: మంత్రి శ్రీధర్‌బాబు

**మొదటి పేజీ తరువాయి**

కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం'' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

**సీఎం పదవిపై కీలక వ్యాఖ్యలు**

సీఎం పదవిపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని, ఆయనే ఉండి తీరుతారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ రేవంత్ అవినీతిరహిత పాలన చేస్తున్నారని కితాబిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమర్థులేనని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షనిర్వహించారంటూ వచ్చిన వార్తలను శ్రీధర్‌బాబు తోసిపుచ్చారు. ఆమె ఎలాంటి సమీక్ష నిర్వహించలేదన్నారు. '' మమ్మల్ని కలవడానికే మీనాక్షి నటరాజన్ సచివాలయానికి వచ్చారు. అక్కడికి ఎవరైనా రావొచ్చు. భాజపా, భారాస నాయకులు కూడా సచివాలయానికి వస్తారు'' అని శ్రీధర్‌బాబు అన్నారు.

# తెలంగాణ మార్కెట్లోకి కొత్త ఎలక్ట్రిక్ బైక్స్



**హైదరాబాద్:** ఎలక్ట్రిక్ మోటర్‌సైకిల్స్ తయారీ సంస్థ ఒబెన్ ఎలక్ట్రిక్ తెలంగాణ మార్కెట్లోకి ప్రవేశించింది. హైదరాబాద్‌లో రెండు, వరంగల్‌లో ఒకటి చొప్పున మొత్తం 3 షోరూమ్‌లను ప్రారంభించింది. వీటిలో సర్వీస్ సెంటర్లు కూడా ఉంటాయి. ఒక్కో కొత్త షోరూమ్‌లో రోర్ ఈజెడ్ వాహనాన్ని కొనుగోలు చేసిన తొలి 30 కస్టమర్లకు కాంప్లిమెంటరీగా బంగారు నాణెం అందిస్తున్నట్లు సీఈవో మధుమిత అగ్రవాల్ తెలిపారు.

రోర్ ఈజెడ్ వాహనం ధర రూ. 89,999గా ఉంటుంది. ఒకసారి చార్జ్ చేస్తే 175 కి.మీ. రేంజి ఇస్తుంది. 2026 ఆర్థిక సంవత్సరం ఆఖరు నాటికి 50 నగరాల్లో 100 పైచిలుకు షోరూమ్‌లు, సర్వీస్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు వివరించారు. ప్రస్తుతం 35 షోరూమ్‌లు ఉన్నాయి.

ఒబెన్ ఎలక్ట్రిక్ దేశవ్యాప్తంగా 15 కొత్త షోరూమ్‌లను ప్రారంభించగా పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కొత్తగా అడుగు పెట్టింది. దీనితో పాటు ఇప్పటికే ఉన్న మార్కెట్లలో తన పరిధిని బలోపేతం చేసుకుంది. ఢిల్లీ ఎన్‌సీఆర్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తర ప్రదేశ్‌లలో కొత్త అవుట్‌లెట్‌లను ప్రారంభించింది.

ఫ్లిప్‌కార్ట్‌కు గట్టిదెబ్బ..

## రూ.కోటికి పైగా జరిమానా..

**ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌కు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డీఏఐ) నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆన్‌లైన్ బీమా పంపిణీకి సంబంధించిన ఈ-కామర్స్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎఫ్ఐపీఎల్)కు ఐఆర్డీఏఐ రూ.1.06 కోట్ల జరిమానా విధించింది.**



**ఫ్లిప్‌కార్ట్ పాల్పడిన ఉల్లంఘనలు ఇవే..**

ఫ్లిప్‌కార్ట్ పలు ఉల్లంఘనలకు పాల్పడినట్లు తేలింది. పాలసీ కొనుగోలుదారులను నేరుగా బీమా కంపెనీకి కాకుండా బీమా మధ్యవర్తికి మళ్లించడం ద్వారా ఐఆర్‌డీఏఐ మార్గదర్శకాలను ఉల్లంఘించింది. గడువు ముగిసిన రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ బీమా పాలసీలను విక్రయించడం వల్ల అదనపు జరిమానాలు చెల్లించాల్సి వస్తుంది. తగినంత నైపుణ్యం లేకపోవడం అంటే కేవలం ఒకేఒక శిక్షణ పొందిన బీమా నిపుణుడితో 70,000 కంటే ఎక్కువ బీమా పాలసీలను విక్రయించింది. ఇది వినియోగదారుల భద్రత గురించి ఆందోళనలను లేవనెత్తింది.

**పాలసీదారులపై ప్రభావం**

రెగ్యులేటరీ చర్య పాలసీ చెల్లుబాటు, క్లెయిమ్ సెటిల్మెంట్లు, కస్టమర్ మద్దతుపై ఆందోళనలను లేవనెత్తుతుంది. తప్పుడు అమ్మకం ప్రమాదాల కారణంగా కొనుగోలుదారులు పాలసీ నిబంధనలను అర్థం చేసుకోవడంలో అడ్డంకులను ఎదుర్కొంటారు. అయితే రిజిస్ట్రేషన్ గడువు ముగిసిన తర్వాత జారీ చేసిన పాలసీలు చట్టపరమైన అనిశ్చితులను ఎదుర్కోవచ్చు. అదనంగా, శిక్షణ పొందిన సిబ్బంది పరిమిత లభ్యత పాలసీదారు సహాయం, వివాద పరిష్కారాన్ని ప్రభావితం చేస్తుంది.

**కఠినంగా బీమా అమ్మకాలు**

జరిమానాను అంగీకరించిన ఫ్లిప్‌కార్ట్, పరిశ్రమ నిబంధనలకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటిస్తూ ఐఆర్డీఏఐ ఉత్తర్వులను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. ఈ చర్య ఈకామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బీమా అమ్మకాలను కఠినంగా అమలు చేయడానికి సంకేతం. పాలసీ కొనుగోలుదారులు ఆన్‌లైన్లో బీమా కొనుగోలు చేయడానికి ముందు రిజిస్ట్రేషన్ వివరాలను ధృవీకరించడం, పాలసీ నిబంధనలను జాగ్రత్తగా చదవడం, సర్టిఫైడ్ ప్రొఫెషనల్స్ నుండి మార్గదర్శకత్వం పొందడం మంచిది.

# ఇక బంగారం కొనడం కష్టమే!.. ఎందుకంటే?

**దేశంలో బంగారం ధరలు భారీగా పెరిగిపోతున్నాయి. వరుసగా నాలుగో రోజు (ఏప్రిల్ 12) గోల్డ్ రేటు గరిష్టంగా రూ. 270 పెరిగింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా పసిడి ధరలలో మార్పులు జరిగాయి. ఈ కథనంలో ఏ ప్రాంతంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయనే వివరాలను తెలుసుకుందాం.**



హైదరాబాద్, విజయవాడలలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 87,700 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 95,670 వద్ద నిలిచాయి. నిన్న మాదిరిగానే ఈ రోజు కూడా రూ. 250 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 270 (24 క్యారెట్స్ 10గ్రా) పెరిగింది. ఇదే ధరలు గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో కూడా కొనసాగుతాయి.

చెన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ. 250, రూ. 270 పెరిగింది. దీంతో ఇక్కడ 10గ్రా 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 87,700 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 95,670 వద్ద ఉంది.

దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు రూ. 87,850 (10గ్రా 22 క్యారెట్స్), రూ. 95,850 (10గ్రా 24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే.. ఈ రోజు ధరలు వరుసగా రూ. 250, రూ. 270 ఎక్కువ. అంతే కాకుండా.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. ఢిల్లీలో గోల్డ్ రేటు కొంత ఎక్కువగానే ఉంది.

**వెండి ధరలు**

బంగారం ధరలు మాదిరిగానే.. వెండి ధరలు కూడా కొంత పెరుగుదలవైపు అడుగులు వేసాయి. ఈ రోజు (ఏప్రిల్ 12) కేజీ సిల్వర్ రేటు రూ. 1,10,000 చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం కేజీ వెండి రేటు రూ. 1,00,000 వద్ద ఉంది.



## తెలుగమ్మాయి తప్పటడుగులు..
# చూసుకోవాలేమో!

ఇండస్ట్రీలోకి తెలుగమ్మాయి రావడమే అరుదు. అలాంటిది వచ్చిన అవకాశాల్ని ఎంతో జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవాలి. కానీ 'బేబీ' వైష్ణవిని చూస్తుంటే మాత్రం తప్పటడుగులు వేస్తుందేమో అని పిస్తుంది. ఎందుకంటే వరసపెట్టి రెండు ఫ్లాప్స్ పడ్డాయి.

షార్ట్ ఫిల్మ్ నటిగా కెరీర్ మొదలుపెట్టిన వైష్ణవి చైతన్య.. సినిమాల్లోనూ బన్నీ, నాని సరసన సహాయ పాత్రలు చేసింది. ఎప్పుడైతే 'బేబి' మూవీతో హీరోయిన్ గా మారిందో ఈమె ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఇలాంటప్పుడే ఆచితూచి కథలు ఎంచుకుని అడుగులు వేయాల్సి ఉంటుంది.

ఈ క్రమంలోనే దిల్ రాజు వారసుడు ఆశిష్ హీరోగా నటించిన 'లవ్ మీ' అనే హారర్ మూవీ చేసింది. ఇదొక సినిమా వచ్చి వెళ్లిన విషయం కూడా చాలామందికి గుర్తులేదు. తాజాగా టిల్లు ఫేమ్ సిద్ధు జొన్నలగడ్డతో 'జాక్' చేసింది. ఇదైనా ఈమె దశ మారుస్తుందనుకుంటే మళ్లీ నిరాశే ఎదురైంది.

సినిమా ఫ్లాప్ కావడానికి వైష్ణవి చైతన్య పూర్తి కారణం కాకపోవచ్చు. కానీ ఇలా వరస సినిమాలు ఫెయిల్ అవుతున్నాయంటే అందులో వైష్ణవి స్క్రిప్ట్ సెలక్షన్ లాంటి పొరపాట్లు కూడా ఉంటాయి. ఇకముందైనా మంచి కథల్ని ఎంచుకుని మూవీస్ చేస్తే సరి. లేదంటే మాత్రం మొదటికే మోసం వచ్చే ప్రమాదముంది.



# నాన్న లేని లోటు.. విజయశాంతి భర్తీ చేశారు

'దేవర' కోసం లెక్క ప్రకారం ఎన్టీఆర్ రావాలి. కానీ ఆ రోజు అభిమానుల తాకిడి వల్ల ఈవెంట్ జరగలేదు. దీంతో తారక్ మరో ఫంక్షన్ వచ్చే అవకాశం చాన్నాళ్ల తర్వాత మొన్న జరిగింది. ఇప్పుడు మరోసారి తన సోదరుడు కల్యాణ్ రామ్ కోసం ఎన్టీఆర్ వచ్చాడు.

హైదరాబాద్ లో జరిగిన 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ప్రీ రిలీజ్ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్.. చాలా విషయాలు చెప్పుకొచ్చాడు. అన్నయ్య కల్యాణ్ రామ్ సినిమా వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నాడు. అలానే విజయశాంతి గారు మాట్లాడుతుంటే నాన్న లోటు లేనట్లు అనిపించిందని చెప్పుకొచ్చాడు.

ఈ ఆగస్టు 14న తాను నటించిన 'వార్ 2'విడుదలవుతుందని క్లారిటీ ఇచ్చేశాడు. మళ్లీ ఎప్పుడు కనబడతానో లేదో.. ఓసారి తనివితీరా మాట్లాడనివ్వండి అని అభిమానులని ఉద్దేశించి ఇదే ఈవెంట్ లో మాట్లాడాడు. దీనిబట్టి చూస్తుంటే 'వార్ 2' కోసం తప్పితే ఈ మధ్యలో ఎక్కడా తారక్ కనిపించడనమాట.



# జోడీ రిపీట్?

**అల్లు అర్జున్, సమంత మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై జంటగా కనిపించే అవకాశాలు ఉన్నాయనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో తెరపైకి వచ్చింది. 'సన్నాఫ్ సత్యమూర్తి' సినిమాలో అల్లు అర్జున్, సమంత తొలిసారిగా జోడీ కట్టారు. ఆ తర్వాత అల్లు అర్జున్ హీరోగా నటించిన 'పుష్ప: ది రైజ్' చిత్రంలోని ప్రత్యేక గీతం 'ఊ అంటావా...'లో అల్లు అర్జున్, సమంత కలిసి కొన్ని డ్యాన్స్ స్టెప్పులేశారు. తాజాగా ఈ జోడీ మరోసారి రిపీట్ కానుందట.**

**అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో అంతర్జాతీయ స్థాయిలో ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. కళానిధి మారన్ సమర్పణలో సన్ పిక్చర్స్ ఈ సినిమాను నిర్మించనుంది. ఈ ఏడాది ద్వితీయార్ధంలో ఈ సినిమా చిత్రీకరణను మొదలు పెట్టాలనుకుంటున్నారట. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. ఈ చిత్రంలో ఇద్దరు మెయిన్ హీరోయిన్స్, మరో ముగ్గురు అమ్మాయిలు కీలక పాత్రల్లో నటించనున్నారట.**

**ఈ మెయిన్ హీరోయిన్స్‌లోని ఒక రోల్ కోసం సమంతను తీసుకోవాలని చిత్రయూనిట్ ప్లాన్ చేస్తోందని సమాచారం. మరి... అల్లు అర్జున్, సమంతల జోడీ మరోసారి స్క్రీన్‌పై రిపీట్ అవుతుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఈ సంగతి ఇలా ఉంచితే... అట్లీ దర్శకత్వంలో వచ్చిన 'తేరీ' (తెలుగులో 'పోలీసోడు'), 'మెర్సెల్' (అదిరింది) చిత్రాల్లో సమంత ఓ హీరోయిన్‌గా నటించిన విషయం గుర్తుండే ఉంటుంది.**

# మందుబాబులకు గుడ్‌న్యూస్.. థియేటర్లలో పూటుగా తాగేసి సినిమా చూడొచ్చు

**థియేటర్‌లో పాపకార్న్, ఫ్రాంకీస్, కూల్‌డ్రింక్స్ ఎవరైనా అమ్ముతారు. అదే ఆల్కహాల్ అమ్మితే ఎలా ఉంటుంది? అని ఆలోచించింది ప్రముఖ మల్టీప్లెక్స్ చైన్ పీవీఆర్ ఐనాక్స్ . సినిమాలో దమ్మున్నా, లేకపోయినా మందు కోసమైనా జనాలు రాకపోరా? అని యోచిస్తోంది. అసలే జనాలు ఓటీటీకి బాగా అలవాటుపడిపోయారు.**

**జనాల్ని రప్పించడం కోసం..**

అందులోనూ ఏ సినిమా అయిని 8 వారాలు తిరిగే సరికి ఓటీటీలో అందుబాటులోకి వస్తుందని తెలిసి చాలామంది థియేటర్‌కు వెళ్లడమే మానేశారు. వాళ్లను తిరిగి థియేటర్‌కు తీసుకురావాలంటే ఇలా ఏదో ఒక కొత్త ప్లాన్ అమలు చేయాల్సిందే అని పీవీఆర్ బలంగా ఫిక్సయింది. దీనివల్ల ప్రేక్షకులకు ఏదో ఒకలా కిక్కు ఎక్కించాలని నిర్ణయించుకుందన్నమాట! అందుకే బెంగళూరు, గుర్గావ్‌లో మద్యం లైసెన్సు కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది.

**ఇబ్బందులు తప్పవా?**

అటు ఆదాయం పెంచుకోవడంతోపాటు ఇటు సినీప్రియులకు అద్భుతమైన అనుభూతిని కల్పించేందుకు ఇలాంటి ఐడియాతో ముందుకు వస్తోందన్నమాట! కానీ, ఇది అమలు చేస్తే సినిమా చూసేందుకు వచ్చే జనాల కంటే మందు తాగేందుకు బారులు తీరేవారే ఎక్కువవతారని అంటున్నారు. అలాగే ఆడవారికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**ఇది కొత్తేమీ కాదు**

థియేటర్లలో మద్యం అమ్మకాలు అన్న మాట కాస్త ఆశ్చర్యంగా అనిపించినా ఇది మన దేశంలో కొత్తేమీ కాదు. ఆల్‌రెడీ రెండుచోట్ల ఇది అమలవుతూనే ఉంది. న్యూఢిల్లీలోని డైరెక్టర్స్ కట్, ముంబైలోని మైసన్ ఐనాక్స్ మల్టీప్లెక్స్‌లోని లాంజ్ ఏరియాలో మద్యం అమ్ముతున్నారు. సినిమా ప్రారంభానికి ముందు, అయిపోయాక లాంజ్‌లో కూర్చుని కావాల్సినంత మద్యం కొనుక్కుని తాగొచ్చు. కానీ మందు తాగుతూ సినిమా చూసేందుకు మాత్రం అవకాశం లేదు.





# ఆస్కార్ అవార్డ్స్‌లో కొత్త విభాగం

**ఆస్కార్ అవార్డ్స్‌లో కొత్త విభాగం**
**నూరవ అవార్డు వేడుక నుంచి 'స్టంట్ డిజైన్'కి అవార్డు**

**"సినిమాల్లో మేజిక్ చేసేవాటిలో స్టంట్స్‌ది కీలక భాగం. ఇప్పుడు ఆస్కార్స్‌లో కూడా భాగం అయ్యాయి. కొత్తగా స్టంట్ విభాగాన్ని చేర్చి, ఇక ప్రతి ఏడాదీ అవార్డు ఇవ్వనున్నాం. 2027లో విడుదలైన సినిమాలకు 2028లో జరిగే నూరవ ఆస్కార్ అవార్డ్స్ వేడుకలో ఈ విభాగంలో అవార్డు అందించనున్నాం" అని ఆస్కార్ అవార్డు కమిటీ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. "సినిమా తొలి నాళ్ల నుంచి స్టంట్ డిజైన్(Stunt Design) అనేది ఫిల్మ్ మేకింగ్‌లో అంతర్భాగంగా ఉంది.**

సాంకేతిక, సృజనాత్మకత కలిగిన కళాకారుల పనిని గౌరవించడం మాకు గర్వకారణం'' అని అకాడమీ కమిటీ సీఈవో బిల్ క్రామెర్, అకాడమీ అధ్యక్షురాలు జానెట్ యాంగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా కొత్తగా చేర్చిన ఈ స్టంట్ విభాగాన్ని ప్రకటించి, ఓ పోస్టర్‌ని విడుదల చేశారు.

ఈ పోస్టర్‌లో హాలీవుడ్ చిత్రాలు 'ఎవ్రీథింగ్ ఎవ్రీ వేర్, ఆల్ ఎట్ వన్స్, మిషన్ ఇంపాజిబుల్' పోస్టర్స్‌తో పాటు తెలుగు చిత్రం 'ఆర్ఆర్ఆర్' పోస్టర్ కూడా ఉండటం భారతీయ సినిమాకి గర్వకారణం అనే చెప్పాలి. రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా నటించిన 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు పాటు...' పాటకు బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అవార్డు దక్కిన విషయం తెలిసిందే. ఇక ఆస్కార్ అవార్డ్స్‌లో కొత్త విభాగం 'స్టంట్ డిజైన్'ని చేర్చడం పట్ల రాజమౌళి 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు.

**వందేళ్ల నిరీక్షణ ఫలించింది – రాజమౌళి**

''వందేళ్ల నిరీక్షణ ఫలించింది. 2027లో విడుదలయ్యే చిత్రాలకు కొత్తగా ఆస్కార్ స్టంట్ డిజైన్ విభాగం చేర్చడం ఆనందంగా ఉంది. ఈ విభాగంలో గుర్తింపును సాధ్యం చేసినందుకు డేవిడ్ లీన్, క్రిస్ ఓ'హారా మరియు స్టంట్ కమ్యూనిటీకి, స్టంట్ వర్క్ శక్తిని గౌరవించనున్నందుకు బిల్ క్రామెర్, జానెట్ యాంగ్‌లకు ధన్యవాదాలు. ఈ కొత్త విభాగం ప్రకటించిన సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో 'ఆర్ఆర్ఆర్' మూవీ యాక్షన్ విజువల్ మెరవడం చాలా సంతోషంగా ఉంది'' అని రాజమౌళి 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

కాగా ప్రస్తుతం మహేశ్‌బాబు హీరోగా అంతర్జాతీయ స్థాయిలో భారీ బడ్జెట్‌తో ఓ చిత్రం తెరకెక్కిస్తున్నారు రాజమౌళి. ఈ చిత్రం 2027 మార్చి 25న రిలీజ్ కానుందనే వార్త ప్రచారంలోకి వచ్చింది. ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

దశాబ్దాల కల నెరవేరెగా... స్టంట్ విభాగంలో ఆస్కార్ అవార్డును ప్రదానం చేయాలనే విషయంపై దశాబ్దాలుగా కొందరు ఆస్కార్ అవార్డు నిర్వాహకులతో సమావేశమయ్యారు కానీ ప్రయోజనం లేకుండాపోయింది. అయితే స్టంట్ మేన్‌గా కెరీర్ ఆరంభించి, స్టంట్ కో-ఆర్డినేటర్‌గానూ చేసి, ఆ తర్వాత 'జాన్ విక్ (ఓ దర్శకుడిగా), డెడ్ పూల్ 2, బుల్లెట్ ట్రైన్, ది ఫాల్ గై' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన డేవిడ్ లీచ్ ఈ మధ్య కొందరితో కలిసి 'స్టంట్ డిజైన్' విభాగాన్ని చేర్చాలని కోరుతూ, గట్టిగా నినాదాలు చేశారు. దానికి తగ్గ ఫలితం దక్కింది.

ఆ విధంగా స్టంట్ విభాగానికి ఆస్కార్ అవార్డ్స్‌లో గుర్తింపు కోరిన కొందరి దశాబ్దాల కల నెరవేరినట్లు అయింది. ఇక గతంలో స్టంట్ విభాగంలో అవార్డు లేని సమయంలో 1967లో స్టంట్ డైరెక్టర్ యాకిమా కానట్ గౌరవ ఆస్కార్ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత 2013లో స్టంట్ డైరెక్టర్ హాల్ నీడమ్‌కి కూడా ప్రత్యేక ఆస్కార్ ప్రదానం చేసి, గౌరవించింది ఆస్కార్ అవార్డు కమిటీ. ఇక 2028లో జరగనున్న నూరవ ఆస్కార్ అవార్డుతో ఆరంభించి, ప్రతి ఏటా 'స్టంట్ డిజైన్' విభాగంలో అవార్డుని ప్రదానం చేయనున్నారు.

# గుజరాత్ జోరుకు బ్రేక్.. లఖ్‌నవూ హ్యాట్రిక్ విజయం

**ఐపీఎల్ 2025లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ హ్యాట్రిక్ విజయం సాధించింది.**



**లఖ్‌నవూ:** ఐపీఎల్ 2025లో వరుసగా విజయాలతో దూసుకుపోతున్న గుజరాత్ టైటాన్స్‌కు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ షాక్ ఇచ్చింది. ఏకనా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని లఖ్‌నవూ 4 వికెట్లు కోల్పోయి మూడు బంతులు మిగిలుండగా ఛేదించింది. ఓపెనర్ ఐడెన్ మార్‌క్రమ్ (58; 31 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. వన్‌డౌన్ బ్యాటర్ నికోలస్ పూరన్ (61; 34 బంతుల్లో 1 ఫోర్, 7 సిక్స్‌లు) మరోసారి మెరుపులు మెరిపించాడు. మిచెల్ మార్ష్ ఈ మ్యాచ్‌లో ఆడకపోవడంతో ఓపెనర్‌గా వచ్చిన రిషభ్ పంత్ (21; 18 బంతుల్లో 4 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఆయుష్ బదోని (28*; 20 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అబ్దుల్ సమద్ (2*) పరుగులు చేశాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2, రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ పడగొట్టారు. లఖ్‌నవూకు ఇది హ్యాట్రిక్ విజయం కాగా.. గుజరాత్‌కు రెండో ఓటమి.

**మెరిసిన పూరన్, మార్‌క్రమ్**

లక్ష్యఛేదనలో లఖ్‌నవూకు శుభారంభం లభించింది. పంత్, మార్‌క్రమ్ తొలి వికెట్‌కు 65 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. గుజరాత్ ఫీల్డర్ల తప్పిదాలు కూడా లఖ్‌నవూకు కలిసొచ్చాయి. పంత్‌కు ఒక లైఫ్ రాగా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ప్రసిద్ధ్ వేసిన ఐదో ఓవర్‌లో మార్‌క్రమ్‌కు రెండు జీవదానాలు లభించాయి. ప్రసిద్ధ్ బౌలింగ్‌లో పంత్.. సుందర్‌కు క్యాచ్ ఇచ్చాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన పూరన్.. దూకుడుగా ఆడాడు. సాయి కిశోర్ వేసి 10 ఓవర్‌లో మూడు సిక్సర్లు బాదేశాడు. అదే ఓవర్‌లో మార్‌క్రమ్ హాఫ్ సెంచరీ (26 బంతుల్లో) పూర్తి చేసుకున్నాడు. మార్‌క్రమ్‌ను ప్రసిద్ధ్ ఔట్ చేశాడు. అప్పటికే స్కోరు 120 దాటింది. సిరాజ్ బౌలింగ్‌లో పూరన్ సిక్స్, ఫోర్ కొట్టి అర్ధ శతకం (24 బంతుల్లో) అందుకున్నాడు. జోరు మీదున్న పూరన్‌ను రషీద్ ఖాన్ వెనక్కి పంపాడు. ఈ దశలో బదోని నిలకడగా ఆడాడు. మిల్లర్ (7)ని సుందర్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. చివరి ఓవర్‌లో లఖ్‌నవూ విజయానికి ఆరు పరుగులు అవసరంగా.. తొలి బంతికి సమద్ సింగిల్ తీశాడు. తర్వాత బదోని వరుసగా ఫోర్, సిక్స్ కొట్టి మ్యాచ్‌ని ముగించాడు.

**టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ బ్యాటర్లలో ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (60; 38 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), సాయి సుదర్శన్ (55; 35 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలు బాదారు. మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. జోస్ బట్లర్ (16; 14 బంతుల్లో 2 ఫోర్లు), రూథర్‌ఫోర్డ్ (22; 19 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. వాషింగ్టన్ సుందర్ (2) నిరాశపర్చాడు. షారుక్ ఖాన్ (11), రషీద్ ఖాన్ (4) నాటౌట్‌గా నిలిచారు. లఖ్‌నవూ బౌలర్లలో రవి బిష్ణోయ్ 2, శార్దూల్ ఠాకూర్ 2, దిగ్వేశ్ రాఠీ, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.**

**భారీ స్కోరు చేసేలా కనిపించినా..**

ఓపెనర్లు గుజరాత్‌కు అదిరిపోయే శుభారంభం అందించారు. క్రీజులో పాతుకుపోయిన గిల్, సుదర్శన్ రిస్కీ షాట్ల జోలికి వెళ్లకుండా నిలకడగా బౌండరీలు బాదారు. 8 ఓవర్లకు వరకు ప్రతి ఓవర్‌లో కనీసం ఒక్క బౌండరీ రాబట్టారు. గిల్ 31 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. దిగ్వేశ్ సింగ్ రాఠీ బౌలింగ్‌లో 46 పరుగుల వద్ద సుదర్శన్ ఇచ్చిన క్యాచ్‌ను అబ్దుల్ సమద్ డ్రాప్ చేశాడు. అదే ఓవర్‌లో చివరి బంతికి ఫోర్ కొట్టి సుదర్శన్ హాఫ్ సెంచరీ (32 బంతుల్లో) అందుకున్నాడు. ఈ క్రమంలో 12 ఓవర్లకు 120/0 స్కోరుతో పటిష్ట స్థితిలో నిలిచిన గుజరాత్ సునాయసంగా 200కు పైచిలుకు పరుగులు చేసేలా కనిపించింది. కానీ, 13 ఓవర్ నుంచి లఖ్‌నవూ బౌలర్లు పుంజుకున్నారు. 25 పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు పడగొట్టి స్కోరు వేగానికి కళ్లెం వేశారు. అవేశ్ ఖాన్ బౌలింగ్‌లో గిల్.. మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో 120 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే రవి బిష్ణోయ్ ఒకే ఓవర్‌లో సుదర్శన్, వాషింగ్టన్ సుందర్‌ను వెనక్కి పంపాడు. నిలకడగా ఆడిన బట్లర్.. దిగ్వేశ్ బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్‌కు చిక్కాడు. దీంతో 17 ఓవర్లకు గుజరాత్ 147/4తో నిలిచింది. తర్వాత 18, 19 ఓవర్లలో కలిపి 22 రన్స్ వచ్చాయి. ఇన్నింగ్స్ చివరి ఓవర్ వేసిన శార్దూల్ వరుసగా రెండు వికెట్లు పడగొట్టాడు. రూథర్ ఫోర్డ్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగ్గా.. తర్వాత బంతికే రాహుల్ తెవాతియా (0).. మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు.





# సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ సత్తా చాటింది

**హైదరాబాద్:** వరుస ఓటములతో డీలాపడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎట్టకేలకు గెలుపు బాట పట్టింది. అభిషేక్ శర్మ సిక్స్‌లతో చెలరేగడంతో పంజాబ్ కింగ్స్ నిర్దేశించిన 246 పరుగుల భారీ టార్గెట్‌ను రెండే వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. కొండంత లక్ష్యాన్ని సన్‌రైజర్స్ 18.3 ఓవర్లలోనే కరిగించింది. అభిషేక్ శర్మ (141; 55 బంతుల్లో 14 ఫోర్లు, 10 సిక్స్‌లు) పంజాబ్ బౌలర్లపై పంజా విసిరాడు. వరుస ఫోర్లు, సిక్సర్లతో ఉప్పల్ మైదానంలో పరుగుల వరద పారించాడు. అభిషేక్ ధాటికి పంజాబ్ ఏకంగా ఎనిమిది మందితో బౌలింగ్ చేయించింది. అయినా, వారు అభిషేక్‌ను దూకుడు అడ్డుకోలేకపోయారు. ట్రావిస్ హెడ్ (66; 37 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించాడు. క్లాసెన్ (21*; 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), ఇషాన్ కిషన్ (9*; 6 బంతుల్లో 1 సిక్స్) పరుగులు చేశారు. పంజాబ్ బౌలర్లలో చాహల్, అర్ష్‌దీప్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 245 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (82; 36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) చెలరేగాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (36; 13 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) అదే జోరును కొనసాగిస్తూ క్రీజులో ఉన్నంతసేపు విధ్వంసం సృష్టించాడు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (42; 23 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) కూడా మెరుపులు మెరిపించాడు. చివర్లో స్టాయినిస్ (34*; 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) దంచికొట్టాడు. నేహల్ వధేరా (27) ఫర్వాలేదనిపించగా.. శశాంక్ సింగ్ (2), మ్యాక్స్‌వెల్ (3) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. సన్‌రైజర్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ 4, ఎషాన్ మలింగ 2 వికెట్లు పడగొట్టారు.

# ఐదు టైటిళ్ల సీఎస్కే ఖాతాలో చెత్త రికార్డు!


**ఈ సీజన్ సీఎస్కేకు కలిసిరావడం లేదు. ముంబయిపై విజయం తర్వాత.. ఇప్పటివరకు ఒక్క గెలుపు లేకుండా పోయింది. సొంత మైదానం చెపాక్‌లోనూ ఓటమి తప్పడం లేదు.**

ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిళ్లను గెలిచిన టీమ్‌లు రెండే. అందులో ఒకటి చెన్నై సూపర్ కింగ్స్. కానీ, ప్రస్తుత ఐపీఎల్ 18వ సీజన్‌లో మాత్రం ఏదీ కలిసిరావడం లేదు. ఆరంభ మ్యాచ్ మినహా.. ఆ తర్వాత ఒక్క దాంట్లోను విజయం దక్కలేదు. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ తో చెపాక్ వేదికగా పోరులోనూ సీఎస్కేకు ఓటమి తప్పలేదు. ఈ క్రమంలో చెన్నై ఖాతాలో అత్యంత చెత్త రికార్డు నమోదైంది. ఐపీఎల్ చరిత్రలో సీఎస్కే తొలిసారి వరుసగా ఐదు మ్యాచుల్లో ఓడిపోవడం గమనార్హం. చెపాక్‌లో మూడు మ్యాచులు మొదటిసారి కోల్పోయింది. బంతులపరంగా ఐపీఎల్‌లో చెన్నైకి అత్యంత ఘోరమైన ఓటమి ఇదే. మరో 65 బంతులు ఉండగానే సీఎస్కేపై కేకేఆర్ విజయం సాధించింది. ఈ సీన్‌లో ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే మిగతా ఎనిమిది మ్యాచుల్లో చెన్నై కనీసం 7 గెలవాల్సి ఉంటుంది. ఇందులో ఏ ఒక్కటి ఓడినా ఇంటిముఖం పట్టడమే. అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

**మా బ్యాటర్లు దృష్టిపెట్టాలి: ధోనీ**

1"గత కొన్ని మ్యాచులుగా మాకు ఏదీ కలిసిరావడం లేదు. సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. కేకేఆర్‌పై తగినన్ని పరుగులు చేయలేదనేది వాస్తవం. రెండో ఇన్నింగ్స్‌లో బంతి కాస్త నెమ్మదిస్తుందని భావించాం. కానీ, తొలి ఇన్నింగ్స్ నుంచి బ్యాటింగ్‌కు కష్టంగా మారింది. నాణ్యమైన స్పిన్నర్లు కలిగిన కేకేఆర్‌ను అడ్డుకోవడం తేలికేం కాదు. మేం సరైన పార్టనర్‌షిప్‌లను నమోదు చేయలేదు. మా ఓపెనర్లు మంచి బ్యాటర్లే. నాణ్యమైన క్రికెట్ షాట్లు ఆడే క్రికెటర్లు. ఇతర ఆటగాళ్లతో పోల్చడం సరైంది కాదు. అయితే, స్కోరు కార్డును చూసి నిరాశ చెందకుండా ఉండాలి. ఆరంభంలో త్వరగా వికెట్లను కోల్పోతే మిడిలార్డర్ కాచుకుని ఉండాలి. భాగస్వామ్యాలను నమోదు చేయాలి. ఆ విషయంలో మేం వెనకబడ్డాం" అని సీఎస్కే కెప్టెన్ ధోనీ వెల్లడించాడు. చెన్నై కేవలం 103 పరుగులకే పరిమితం కావడంపై కామెంట్రీ చేసిన రవిశాస్త్రి తీవ్ర అసహనం వ్యక్తంచేశాడు. 'అస్సలు ఉపేక్షించేదే లేదు' అంటూ వ్యాఖ్యానించాడు.





# లఖ్‌నవూతో మ్యాచ్.. గుజరాత్ ఆల్‌రౌండర్ టోర్నీకి దూరం

**IPL 2025: ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ ఏకంగా టోర్నీ నుంచే వైదొలగాల్సిన పరిస్థితి వచ్చింది. ఈమేరకు ఫ్రాంచైజీ కూడా ప్రకటన చేసింది.**

ఐపీఎల్ 2025 టోర్నీ మొదటి సగం ముగింపు దశకు చేరుకుంటుంది. ఇప్పటికే పలు జట్లు ఐదేసి మ్యాచ్‌లు ఆడేశాయి. ఇప్పుడు గుజరాత్ టైటాన్స్ ఆరో మ్యాచ్ కోసం సన్నద్ధమవుతోంది. ఈక్రమంలో మరో కీలక ప్లేయర్‌ను గుజరాత్ కోల్పోయింది. మైదానంలో చురుగ్గా ఉండే గ్లెన్ ఫిలిప్స్ సన్‌రైజర్స్‌తో మ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డాడు. ఆ తర్వాత స్కానింగ్ తీయగా గజ్జల్లో గాయమైనట్లు తేలింది. దీంతో మిగతా మ్యాచుల్లో ఆడటం కష్టమనే ఉద్దేశంతో టోర్నీకే దూరమయ్యాడు. "గ్లెన్ ఫిలిప్స్ త్వరగా కోలుకోవాలని మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది" అని గుజరాత్ టైటాన్స్ పోస్టు చేసింది. గత సీజన్‌లో న్యూజిలాండ్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ ఆటకు దూరమైన సంగతి తెలిసిందే. ఫీల్డింగ్ చేస్తూనే తీవ్రంగా గాయపడటంతో చాలాకాలం పాటు మైదానంలోకి దిగలేదు.

**ఇప్పటికే రబాడ దూరం..**

ఐదు మ్యాచుల్లో నాలుగు విజయాలు సాధించిన గుజరాత్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అన్ని విభాగాల్లో రాణిస్తూ ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించింది. ఇవాళ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో తలపడేందుకు సిద్ధమైంది. ఈ సమయంలో కీలక పేసర్ కగిసో రబాడ కూడా జట్టుకు దూరమయ్యాడు. ఇప్పటికే సిరాజ్, అర్షద్ ఖాన్, ప్రసిద్ధ్ కృష్ణతో కూడిన పేస్ దళం నాణ్యమైన ప్రదర్శన చేస్తోంది.

**లఖ్‌నవూ గెలిస్తే అగ్రస్థానంలోకి..**

గుజరాత్ టైటాన్స్‌పై లఖ్‌నవూ గెలిస్తే పాయింట్ల పట్టికలో తొలి స్థానానికి దూసుకొచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐదు మ్యాచుల్లో మూడు విజయాలు సాధించింది. ఆరు పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. ఇప్పుడు విజయం సాధిస్తే లఖ్‌నవూ ఖాతాలోకి 8 పాయింట్లు అవుతాయి. మెరుగైన రన్‌రేట్‌ను సాధిస్తే లఖ్‌నవూనే అగ్రస్థానంలోకి దూసుకెళ్తుంది.

## పంజాబ్ బ్యాటర్ల వీరబాదుడు..

# సన్‌రైజర్స్ హైదరాబాద్ ముందు భారీ లక్ష్యం

**ఐపీఎల్ 2025లో భాగంగా ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ముందు పంజాబ్ కింగ్స్ భారీ లక్ష్యం ఉంచింది.**

**హైదరాబాద్:** ఐపీఎల్ 2025లో భాగంగా ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ముందు పంజాబ్ కింగ్స్ భారీ లక్ష్యం ఉంచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 245 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (82; 36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (36; 13 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) అదే జోరును కొనసాగిస్తూ క్రీజులో ఉన్నంతసేపు విధ్వంసం సృష్టించాడు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (42; 23 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) కూడా మెరుపులు మెరిపించాడు. చివర్లో స్టాయినిస్ (34*; 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) దంచికొట్టాడు. నేహల్ వధేరా (27) ఫర్వాలేదనిపించగా.. శశాంక్ సింగ్ (2), మ్యాక్స్‌వెల్ (3) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. సన్‌రైజర్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ 4, ఎషాన్ మలింగ 2 వికెట్లు పడగొట్టారు.

**దంచుడే దంచుడు..**

ఇన్నింగ్స్ ఆరంభం నుంచే పంజాబ్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. షమి వేసిన తొలి ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. కమిన్స్ వేసిన నెక్స్ట్ ఓవర్‌లో వరుసగా సిక్స్, ఫోర్ కొట్టిన ప్రియాంశ్.. షమి వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో 6, 6, 4 బాదేశాడు. అదే ఓవర్‌లో చివరి బంతిని ప్రభ్‌సిమ్రన్ స్టాండ్స్‌లోకి పంపడంతో స్కోరు 50 దాటింది. హర్షల్ పటేల్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన ప్రియాంశ్.. తర్వాత బంతికే నితీశ్ రెడ్డికి చిక్కాడు. మరోవైపు.. ప్రభ్‌సిమ్రన్ నిలకడగా బౌండరీలు బాదాడు. హర్షల్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి శ్రేయస్ జోరందుకోగా.. ప్రభ్‌సిమ్రన్‌ను ఎషాన్ మలింగ వెనక్కి పంపాడు. అప్పటికి స్కోరు 91/2 (6.5 ఓవర్లు). తర్వాత స్కోరు వేగం కాస్త నెమ్మదించడంతో 11 ఓవర్లకు పంజాబ్ 129/2తో నిలిచింది.



### గేర్లు మార్చిన శ్రేయస్

11 ఓవర్ల ఆట తర్వాత శ్రేయస్ గేర్లు మార్చి ఆడాడు. జీషాన్ వేసిన 12 ఓవర్‌లో రెండు సిక్స్‌లు, ఓ ఫోర్ బాదాడు. షమి బౌలింగ్‌లో ఫోర్ కొట్టి 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. మరో ఎండ్‌లో పంజాబ్ వరుసగా వికెట్లు కోల్పోయింది. నేహాల్ వధేరాను ఎషాన్ మలింగ, శశాంక్ సింగ్‌ను హర్షల్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నారు. దీంతో 15 ఓవర్లకు స్కోరు 177/4. జీషాన్ వేసిన 16 ఓవర్‌లో 10 పరుగులు రాగా.. ఎషాన్ వేసిన 17 ఓవర్‌లో శ్రేయస్ నాలుగు ఫోర్లు బాదేయడంతో స్కోరు 200 దాటేసింది. తర్వాత హర్షల్ ఒకే ఓవర్‌లో మ్యాక్స్‌వెల్, శ్రేయస్‌ను పెవిలియన్‌కు పంపి ఐదే పరుగులు ఇచ్చాడు. కమిన్స్ 19 ఓవర్‌లో ఎనిమిది పరుగులిచ్చాడు. షమి వేసిన చివరి ఓవర్‌లో మొదటి రెండు బంతుల్లో మూడు పరుగులు రాగా.. ఆఖరి నాలుగు బంతులకు స్టాయినిస్ వరుసగా నాలుగు సిక్సర్లు బాదేశాడు.

ఐపీఎల్ చరిత్రలో పంజాబ్ కింగ్స్‌కు ఇది రెండో అత్యధిక స్కోరు. 2024లో కోల్‌కతాపై 262/2 స్కోరు చేసింది.